RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006 9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 221 బుధవారం 03 ఏప్రిల్ 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

# జగన్‌కు సునీత సవాల్..

## - బహిరంగ చర్చకు ఎక్కడికైనా నేను సిద్ధం..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 02:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైఎస్ సునీత సీఎం జగన్ పై మండిపడ్డారు.తాను అడిగే ప్రశ్నలకు అన్నగా కాకపోయినా సరే.. సీఎంగానైనా సమాధానం చెప్పాలన్నారు. తన తండ్రిని హత్య చేసిన నేరస్తులను జగన్ ఎందుకు కాపాడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. కడపలో అవినాష్ రెడ్డిని ఓడించాలని.. జగన్ ను కూడా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరినైనా ఒకసారి మాత్రమే మోసం చేయగలరని.. పదే పదే మోసం చేయలేరని సునీత నర్రెడ్డి అన్నారు. సీఎం జగన్ ప్రజలను పదేపదే మోసం చేస్తున్నారని విమర్శించారు. గత కొన్ని రోజులుగా తాను, వైఎస్ షర్మిల మాట్లాడుతుంటే అవి వేరే ప్రభావంతోనే అలా మట్లాడుతున్నట్లు విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ట్రాప్ లో పడలేదని.. మీ మాటలు నమ్మి ప్రజలే ట్రాప్ లో పడుతున్నారని అన్నారు.తన తండ్రి వివేకా హత్య కేసు విషయంలో జగన్ తనతో తోలుబొమ్మలాట ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మిమ్మల్ని గుడ్డిగా నమ్మి చెప్పినట్లు చేశానిని.. ప్రస్తుతం తాను చేసిన తప్పును తెలుసుకున్నానన్నారు. వాటికి సరిద్దిద్దుకునే సమయం వచ్చిందన్నారు.కడపలో అవినాష్ రెడ్డిని ఓడించాలని.. జగన్ ను కూడా ఓడించాలని కడప ప్రజలకు పిలుపునిచ్చారు. అవినాష్ పై వైఎస్

వివరాలు 2లో

# అంతకుడు పార్లమెంట్లో అడుగు పెట్టకూడదు..

## - వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు..!

**ఆంధ్ర ప్రగతి/కడప, ఏప్రిల్ 02:** 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున కడప లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.వైఎస్ఆర్ కడప జిల్లా ఇడుపులపాయలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద ఆమె నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ షర్మిల తల్లి వైఎస్ విజయమ్మ, కుమార్తె ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తన పోటీపై కీలక ప్రకటన చేశారు. కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని.. వైఎస్ఆర్ బిడ్డ నిలబడుతుందని షర్మిల తెలిపారు. 'ఈ నిర్ణయం తనకు సులువైంది కాదని.. ఈ నిర్ణయం నా కుటుంబాన్ని చీలుస్తుంది అని తెలుసు.. అయినా తప్పని సరి పరిస్థితిలో తీసుకున్న నిర్ణయం'అని వైఎస్ షర్మిల వెల్లడించారు.

### సీఎం అయ్యాక జగన్ మారిపోయాడు

మరోవైపు ఏపీ సీఎం, సోదరుడు వైఎస్ జగన్‌పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక వైఎస్ జగన్ పూర్తిగా మారిపోయాడని ఆరోపించారు. ఈ జగన్ మోహన్ రెడ్డికి తనకు పరిచయం లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ తన అనుకున్న వాళ్ళను అందరినీ నాశనం చేశాడు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహించారంటూ షర్మిల మండిపడ్డారు. చిన్నాన్న వైఎస్ వివేకాను హత్య చేసిన వ్యక్తిని కడప లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించారని మండిపడ్డారు. ఈ నిర్ణయం తాను జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలిపారు. హత్య చేసిన వాళ్లకు శిక్ష లేదు, హత్య చేసిన వాళ్ళు, చేయించిన వాళ్ళు తప్పించుకుని తిరుగుతున్నారు..అన్ని సాక్ష్యాలు ఉన్నా చర్యలు లేవు అని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అసహనం వ్యక్తం చేశారు.

### ఒక హంతకుడు పార్లమెంట్ మెట్లు ఎక్కకూడదు

సిట్టింగ్ ఎంపీ అవినాశ్ రెడ్డి హంతకుడు అంటూ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు



విమర్శలు చేశారు. మళ్ళీ అవినాష్ రెడ్డికి సీట్ ఇవ్వడం తట్టుకోలేకపోయినట్లు తెలిపారు. వైసీపీ పునాదులు రక్తంతో నిండిపోయాయని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో వైఎస్ వివేకానందరెడ్డి హత్యను రాజకీయం కోసం వాడుకున్నారంటూ వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. దివంగత వైఎస్ఆర్, వైఎస్ వివేకానందరెడ్డిలు రామ లక్ష్మణుడిలా బతికారని గుర్తు చేశారు. ఇకపోతే కడప ఎంపీగా గెలుపొందాలనేది తన చిన్నాన్న అయిన వివేకా కోరిక అని వైఎస్ షర్మిల తెలిపారు. వివేకానందరెడ్డి ఆఖరి కోరిక తనను ఎంపీగా చూడాలని.. అయితే తనను ఎందుకు ఆయన ఎంపీగా ఉండమని అడిగారో ఇవ్వాళ అర్థం అయ్యింది అని షర్మిల తెలిపారు. తాను హత్యా రాజకీయాలకు విరుద్ధమని, ఒక హంతకుడు పార్లమెంట్ మెట్ ఎక్కకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైఎస్ షర్మిల చెప్పుకొచ్చారు. ఒక్క అవకాశం అని చెప్పి రాష్ట్రాన్ని ముంచారంటూ వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. రాజన్న రాజ్యం అని చెప్పి రాక్షస రాజ్యం తెచ్చాడని...ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని పీసీసీ చీప్ వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# ఎవర్ని అడిగినా బాబుకే ఓటేస్తామంటున్నారు..!

## - మంత్రి ధర్మాన ప్రసాదరావు



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 02:** రానున్న ఎన్నికల్లో ఎవరికి ఓటు వేస్తావంటూ ఏ ఒక్కరినీ అడిగినా బాబుకే ఓటు వేస్తామని అంటున్నారని, మన గుర్తు ఏదని అడిగితే సైకిల్ లేదా హస్తం అని చెబుతున్నారని వైకాపా సీనియర్ నేత, మంత్రి ధర్మాన ప్రసాద రావు అన్నారు.పైగా, చాలా మందికి మన పార్టీ గుర్తు ఇంకా ఏదనే విషయం తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఐదేళ్లు అధికా రంలో ఉన్నప్పటికీ ప్రయోజనం ఏంటని, కనీసం పార్టీ గుర్తును కూడా ప్రజల్లోకి తీసుకెళ్ల లేకపోయామని ఆయన నిర్వేదం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నగర పరిధిలోని బలగ, శ్రీకాకుళం రూరల్ మండలం తండేంవలస పంచాయతీ బెండవానిపేటలో సోమవారం వైకాపా శ్రీకాకుళం లోక్‌సభ అభ్యర్థి పేరాడ తిలక్‌తో కలిసి మంత్రి ధర్మాన ప్రసాద రావు ప్రచారం చేశారు.ఆయన మాట్లాడుతూ, యుద్ధానికి సిద్ధమవుతున్న ప్రస్తుత తరుణంలో ఇప్పటికీ చాలా మందికీ పార్టీ గుర్తు ఏంటో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీకి ఓటేస్తారని అడిగితే చాలామంది బాబుకే వేస్తామని సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. ఏ బాబుకు ఓటేస్తారని మళ్లీ అడిగితే సైకిల్ లేదా హస్తం అని అంటున్నారని విచారం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే విశాఖ రాజధానిని చేస్తామని మంత్రి ధర్మాన మరోమారు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడం గమనార్హం.

## ఎన్నికల ముందు పింఛన్ల పంపిణీపై..

# వైసీపీది రాజకీయ కుట్ర..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 02:** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బహిరంగ లేఖ రాశారు. సామాజిక పింఛన్ల పంపిణీ అనేది ప్రభుత్వ బాధ్యత అని.. ఆ బాధ్యతలను సీఎం జగన్ సక్రమంగా నిర్వహించడం లేదని విమర్శించారు.దురుద్దేశంతో వయోవృద్ధులు, దివ్యాంగులను అవస్థలపాలు చేస్తున్నారని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎప్పుడూ లేని విధంగా.. ఎన్నికల ముందు పింఛన్ల పంపిణీపై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాలంటీర్లను నగదు పంపిణీ చేసే బాధ్యతల నుంచి ఎన్నికల సంఘం తప్పించిందని అన్నారు. ఈ పరిణామాన్ని వైసీపీ కుట్రలు, కుతంత్రాలకు ఉపయోగించుకుంటున్న విధానాన్ని రాష్ట్ర ప్రజలు, పింఛను లబ్దిదారులు అర్థం చేసుకోవాలని కోరారు. మార్చిలో 15 రోజుల్లోనే సొంత కాంట్రాక్టర్లకు 13 వేల కోట్లు విడుదల చేసిన



ప్రభుత్వం.. పింఛన్ దారులకు ఇవ్వాల్సిన రూ.2 వేల కోట్లు కూడా సొంత కాంట్రాక్టర్లకు కట్టబెట్టి ఖజానా ఖాళీ చేసిందని ఆరోపించారు. నిధుల కొరత వల్లే పింఛన్ల పంపిణీ జాప్యం చేస్తున్నారని.. తెలుగుదేశంపై నెపం నెట్టి ఎన్నికల్లో లబ్ది పొందడానికి అవ్వా తాతల్ని అవస్థలపాలు చేయడం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు. పింఛన్ల విషయంలో వైసీపీది రాజకీయ కుట్ర అని.. ప్రజలు దీనిని అర్థం చేసుకోవాలని కోరారు. "ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాలంటీర్లను నగదు పంపిణీ చేసే బాధ్యతల నుండి ఎన్నికల సంఘం తప్పించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఇళ్ల వద్దకే పింఛన్లు అందించాలని ఎన్నికల సంఘం చెప్పింది. గతంలో ఏప్రిల్ 1వ తేదీకి ముందే పింఛన్ల నిధులు బ్యాంకుల నుండి విత్ డ్రా చేసి 1వ తేదీన పంపిణీ చేశారు. ఈ ఏడాది కూడా ముందే బ్యాంకుల నుండి విత్ డ్రా చేసి ఉంటే ఎలాంటి ఇబ్బందీ ఎదురయ్యేది కాదు. మార్చి 16 నుండి మార్చి 30 మధ్య 15 రోజుల్లోనే సొంత కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు విడుదల చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం.. పింఛన్ దారులకు ఇవ్వాల్సిన రూ.2వేల కోట్లు కూడా సొంత కాంట్రాక్టర్లకు కట్టబెట్టి ఖజానా ఖాళీ చేశారు. నిధుల కొరత వల్లే పింఛన్ల పంపిణీ జాప్యం

వివరాలు 2లో

# మండుతున్న ఎండలు.. ఏపీ స్కూళ్లకు వాటర్ బెల్స్!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి,ఏప్రిల్ 02:** ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్ బెల్స్ మోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఎండ వేడిమి కారణంగా డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు రోజులో మూడుసార్లు ఈ వాటర్ బెల్స్ మోగించాలని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఆదేశాల ప్రకారం విద్యార్థులకు లంచ్ బ్రేక్ ఇచ్చినట్లుగానే 5 నిమిషాల పాటు వాటర్ బ్రేక్ ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8:45, 10:50, 11:50 గంటలకు ఒకసారి వాటర్ బెల్ మోగించనున్నారు. బెల్ మోగించిన వెంటనే విద్యార్థులు మంచినీళ్లు తాగేలా చూడాలని విద్యాశాఖ సూచించింది. నిజానికి ఈ వాటర్ బెల్స్ విధానాన్ని 2019లో మొదటిసారిగా కేరళలోని పాఠశాలలు ప్రారంభించాయి. దీనికి విశేష స్పందన రావడంతో వివిధ రాష్ట్రాల్లోని పాఠశాలల్లోనూ దీన్ని అమలుచేస్తున్నారు.

# కడపలో వైసీపీని అవినాష్‌ని ఓడించడమే నా మా లక్ష్యం..

## - వైయస్ సునీత సంచలన వ్యాఖ్యలు..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 02:** ఆంధ్రప్రదేశ్లో మళ్లీ వైసీపీని అధికారంలోకి రాకుండా చేయాలి. కడప ఎంపీగా అవినాష్ రెడ్డి ని ఓడించడమే నా లక్ష్యం.. ' అటూ వైఎస్ సునీత ప్రకటించారు. మంగళవారం నాడు సునీత కడపలో మీడియాతో మాట్లాడారు. వైఎస్ వివేకాను ఎవరు హత్య చేశారో ప్రజలకు తెలుసునని, ప్రజలు చాలా తెలివైన వారని, ప్రతిసారీ మోసపోరని అన్నారు. నిజమేంటో ప్రజలకు బాగా తెలుసునని, ప్రతిసారి ఎవరూ అందరినీ మోసం చేయలేరని అన్నారు. ఏం జరిగిందో కడప ప్రజలకు అంతా తెలుసునని, అన్న సీఎం జగన్ కడప ప్రజల్లో మనిషే కదా?.. ఆయనకు అంత భయమెందుకని ప్రశ్నించారు. వారు ఎందుకు భయపడుతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తాను ఎక్కడైనా చర్చకు సిద్ధమని.. తన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని వైఎస్ సునీత స్పష్టం చేశారు. ఎక్కడ చెబితే అక్కడ



చర్చకు సిద్ధమన్నారు. సీఎం జగన్కు చెందిన చానల్లో రమ్మన్నా చర్చకు వస్తానని సునీత స్పష్టం చేశారు. తాను, వైఎస్ షర్మిల ఎవరి ప్రభావంతోనో మాట్లాడుతున్నామంటున్నారని.. తన తండ్రి హత్య జరిగాక తనతో తోలుబొమ్మలాట ఆడుకున్నారని వైఎస్ జగన్ టార్గెట్గా విమర్శలు చేశారు. గతంలో వారిని గుడ్డిగా నమ్మి చెప్పినట్లు చేయాల్సి వచ్చిందని.. వాస్తవాలేంటో ప్రజలకు తెలుసన్నారు. ప్రతిసారి అందరినీ మోసం చేయలేరని గుర్తుపెట్టుకోవాలని.. అన్నగా తనకు సమాధానం చెప్పలేకపోయినా ఫర్వాలేదు.. సీఎంగానైనా చెప్పాలన్నారు సునీతా రెడ్డి. వైఎస్సార్సీపీ పునాదులు రక్తంతో తడిసిపోయాయని.. ప్రతి ఒక్కరూ వైఎస్సార్సీపీ నుంచి బయటకు రావాలన్నారు. లేకపోతే ఆ పాపం చుట్టుకుంటుందని.. అందరూ ధైర్యాన్ని ఓటు ద్వారా చూపిద్దామన్నారు. తన అన్న పార్టీకి ఓటు వేయొద్దు, జగనన్న పార్టీని ఎన్నికల్లో గెలవనీయకూడదన్నారు. తన తండ్రిని హత్య చేసిన వారికి, చేయించిన వారికి శిక్ష పడాలన్నారు సునీత. వివేకానందరెడ్డికి జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని.. వైఎస్సార్సీపీకి ఓటు వేయొద్దని, వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వాన్ని దించాలని పిలుపునిచ్చారు. తండ్రిపోయిన బాధలో తల్లడిల్లుతున్న కుమార్తె ఒకవైపు, చంపినవాళ్లు, చంపించినవాళ్లు, వాళ్లను కాపాడుతున్నవాళ్లు మరోవైపు ఉన్నారన్నారు. ఎంపీగా పోటీ చేయాలని వివేకా శాయశక్తులా కృషి చేశారని, ఆ ప్రయత్నంలోనే హత్యకు గురయ్యారని వైఎస్ సునీత అన్నారు. ఏపీసీసీ

వివరాలు 2లో

# ఎన్నికల ముందు పింఛన్ల పంపిణీపై.. వైసీపీది రాజకీయ కుట్ర..!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాలో పింఛన్ల పంపిణీకి సరిపడా నిధులుంటే ఏప్రిల్ 1కి ముందే బ్యాంకుల నుండి నిధులు విత్ డ్రా చేసి ఉండేవారు కదా!ఇళ్ల వద్దే పింఛన్ ఇవ్వాలని ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను జగన్ రెడ్డి లెక్క చేయకుండా.. మండుటెండల్లో పింఛన్ దారులను కష్టపెట్టి, ఆ నెపాన్ని ప్రతిపక్షాలపై నెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారు. జగన్ తన రాజకీయ లబ్ధి కోసం అవ్వాతాతల్ని, దివ్యాంగుల్ని కష్టపెట్టే కుట్ర చేస్తున్నారు.గత ఎన్నికల సమయంలో బాబాయి హత్యను జగన్‌రెడ్డి రాజకీయ లబ్ధికి వాడుకున్నాడు. 'నారాసుర రక్త చరిత్ర' అని నాపై నిందలేశాడు. అలాగే నేడు పింఛన్ల పంపిణీ విషయంలో జగన్నాటకం ఆడుతూ పింఛన్‌దారులకు నమ్మక ద్రోహం చేస్తున్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులు, ప్రజలు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్ల పంపిణీకి ఎప్పటిలాగే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోమని ఎన్నికల కమిషన్ సూచించింది. అందుబాటులో ఉన్న 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదు? దీన్ని బట్టి పింఛన్ దారులపై జగన్ రెడ్డి చూపుతున్నది కపట ప్రేమ, మొసలి కన్నీరని స్పష్టమవుతోంది. ఏప్రిల్ 3వ తేదీ నుండి పింఛన్లు ఇళ్ల వద్ద కాకుండా సచివాలయాల్లో పంపిణీ చేస్తామని సెర్ప్ సీఈఓ మురళీధర్ రెడ్డి మార్చి 28న ఇచ్చిన పత్రికా ప్రకటన సీఎం అనుమతి లేకుండా ఇస్తే, ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇంటి వద్దే పింఛన్ పంపిణీ చేయాలని ముఖ్యమంత్రిగా చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డికి ఎందుకు ఆదేశాలివ్వలేదు? తెలుగుదేశంపై నెపం నెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి అవ్వా తాతల్ని అవస్థలపాలు చేయడం దుర్మార్గం కాదా? తగిన సిబ్బంది లేనందున గ్రామాల్లో లబ్ధిదారుల్ని గుర్తించడం కష్టమని, అందరికీ ఇంటి వద్ద పింఛన్ ఇవ్వలేమని ప్రభుత్వం కుంటి సాకులు చెప్పడం హాస్యాస్పదం. 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది, మరోవైపు రెవెన్యూ, సెర్ప్, మెప్మా, పంచాయతీరాజ్ సిబ్బంది కూడా ఉన్నారు. వీరందరి సహకారంతో ఒక్క రోజులోనే అందరికీ పింఛన్ అందించే వెసులుబాటు ఉంది. అయినా గానీ జగన్ రెడ్డి ప్రభుత్వం కుంటి సాకులు చెప్పడం కేవలం రాజకీయ కుట్ర తప్ప మరేమీ లేదనేది సుస్పష్టం. ఇది కేవలం రాజకీయ కుట్ర అని ప్రజలంతా అర్థం చేసుకోవాలి. దివ్యాంగులు, వృద్దులు, రోగులకు మాత్రమే ఇళ్ల వద్ద పింఛన్లు ఇస్తామని.. మిగిలిన వారికి సచివాలయాల వద్ద ఇస్తామంటూ సర్క్యులర్ ఇవ్వడం దుర్మార్గం. పింఛన్ల పంపిణీ విషయంలో ముఖ్యమంత్రి కుట్రలకు, నాటకాలకు తెరదించి లబ్ధిదారులందరికీ ఇళ్ల వద్దనే పింఛన్లు పంపిణీ చేయాలని ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నాను" అని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.

# మరో నలుగురు ఆప్ నేతల అరెస్ట్ తప్పదు

**- ఆప్ మంత్రి అతిశీ సంచలన ఆరోపణలు**

**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ,ఏప్రిల్2:** లోక్‌సభ ఎన్నికలకు ముందు మరో నలుగురు ఆప్ నేతలు అరెస్టవుతారని దిల్లీ మంత్రి ఆతిశీ ఆరోపించారు. వారిలో తాను కూడా ఉంటానని పేర్కొన్న ఆమె.. మిగతా ముగ్గురు సౌరభ్ భరద్వాజ్, దుర్గేశ్ పాథక్, రాఘవ్ చద్దా అని వెల్లడించారు. దిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈడీ విచారణలో కీలక విషయాలను వెల్లడించిన సంగతి తెలిసిందే. నిందితుడైన విజయ్ నాయర్ తన మంత్రి వర్గంలోని ఆతిశీ, సౌరభ్‌కు రిపోర్టు చేసేవాడని సీఎం పేర్కొన్నట్లు ఏఎస్‌జీ ఎస్‌వీ రాజు కోర్టుకు వెల్లడించారు. తమ పేర్లు బయటకు వచ్చిన నేపథ్యంలో ఆమె తాజాగా మీడియా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. 'నిన్న కోర్టులో ఈడీ.. సౌరభ్, నా పేరు ప్రస్తావించింది. ఈ స్టేట్‌మెంట్ సీబీఐ, ఈడీ వద్ద ఎప్పటి నుంచో ఉంది. కానీ, దానిని ఇప్పుడు బయట పెట్టడానికి కారణం.. కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్, సత్యేంద్ర జైన్ అరెస్టు తర్వాత కూడా ఆప్ ఐక్యంగా ఉందని భాజపా భావించడమే. దాంతో వారి తర్వాత వరుసలో ఉన్న నేతలను జైలులో పెట్టేందుకు యత్నిస్తోంది. నా రాజకీయ జీవితాన్ని కాపాడుకోవడానికి తమ పార్టీలో చేరాలని ఒక వ్యక్తి ద్వారా భాజపా నన్ను సంప్రదించింది. లేకపోతే ఈడీ అరెస్టు చేస్తుందని ఆ వ్యక్తి ద్వారా చెప్పించింది' అని ఆరోపించారు. మద్యం కేసు విచారణలో భాగంగా కేజ్రీవాల్‌కు కోర్టు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయనను తిహాడ్ జైలుకు తరలించారు. ఈ క్రమంలో ఆయన సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? అంటూ అడిగిన ప్రశ్నకు ఆతిశీ బదులిచ్చారు. అందుకు ఎలాంటి కారణం లేదన్నారు. ఈ అంశానికి సంబంధించి రెండు ప్రొవిజన్స్ ఉన్నాయి. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం.. రెండేళ్లకు పైగా శిక్ష పడితే.. ప్రజా ప్రతినిధిగా ఉండేందుకు వీలు ఉండదు. కానీ కేజ్రీవాల్ దోషిగా తేలలేదు. ఆయనకు దిల్లీ అసెంబ్లీలో భారీ మెజార్టీ ఉంది. అందుకే ఆయన రాజీనామా చేయడానికి ఎలాంటి కారణం లేదని తెలిపారు. ఒకవేళ ఆయన రాజీనామా చేస్తే.. ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చడం భాజపాకు మరింత సులభం అవుతుందని విమర్శించారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**ఆంధ్ర ప్రగతి/తిరుమల,ఏప్రిల్2:** : తిరుమల వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఏప్రిల్ 9న క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదిం సందర్భంగా మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించింది. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి , ఈవో ఎవి.ధర్మారెడ్డి తదితరులు పాల్గొని ఆలయ శుద్ధిలో పాల్గొన్నారుచైర్మన్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉగాది పండుగ నేపథ్యంలో ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేసినట్టు తెలిపారు.ఆలయంలో ఉదయం 6 నుంచి ఉదయం 11 గంటల వరకు శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌వో వీర్రాజు, డిప్యూటీ ఈవో లోకనాథం, పెష్కార్ హరి పాల్గొన్నారు.



## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 16 కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 14 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని వివరించారు. నిన్న స్వామివారిని 62,439 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 22,027 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా కానుకల వల్ల హుండీకి రూ. 3.61 ఆదాయం సమకూరిందని వెల్లడించారు.

# కూటమి గెలిస్తేనే పల్నాడు నీటి కష్టాలకు చెక్

**- ఎన్డీఏ కూటమి నేతల ఆత్మీయ సమావేశంలో శ్రీకృష్ణదేవరాయలు**





**ఆంధ్ర ప్రగతి/గుంటూరు, ఏప్రిల్2:** కూటమి అధికారంలోకి వస్తేనే పల్నాడు జిల్లాలో సాగు, తాగు నీటి కష్టాలు తీరుతాయని నరసరావుపేట తెదేపా ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. గురజాల నియోజకవర్గం మాచవరంలో నిర్వహించిన ఎన్డీయే కూటమి నేతల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కృష్ణానదికి వరదలు వస్తే దిగువకు నీరు వస్తుందని సమస్యను ముందుగానే గుర్తించి చంద్రబాబు పట్టిసీమ ప్రాజెక్టు నిర్మించారన్నారు. గురజాల నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలను పూర్తిచేసి సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. మాచర్లతోపాటు చిలకలూరిపేటలో కూడా తాగునీరు దొరకని పరిస్థితి నెలకొందన్నారు. పల్నాడు ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు ఇచ్చే పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. తెదేపా, జనసేన, భాజపా కూటమిపై వైకాపా అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. మైనార్టీలు సహా అన్ని వర్గాల సంక్షేమానికి తెలుగుదేశం కట్టుబడి ఉందన్నారు.ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 20 ఏళ్లు అధికారంలో ఉంటాం, తెదేపా లేకుండా చేస్తామన్న వైకాపా ఐదేళ్లకే శాశ్వతంగా అధికారం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. కాసు మహేశ్‌రెడ్డి అరాచకాలు ఇన్నీ ఇన్ని కావు. పోలీసులను అడ్డ పెట్టుకొని కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారు. తెదేపా అభివృద్ధిని కోరుకుంటోంది.. అరాచకాలను కాదని పేర్కొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న కలప స్వాధీనం




**ఆంధ్ర ప్రగతి/మహానంది, ఏప్రిల్ 02:**నల్లమల అటవీ ప్రాంతం నుండి అక్రమంగా తరలిస్తున్న కలపను ఫారెస్ట్ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. మహానంది మండలం నంద్యాల గిద్దలూరు రహదారి నుండి ఒక బొలెరో వాహనంలో రహస్యంగా కలప అక్రమ రవాణా జరుగుతుంది అన్న సమాచారం మేరకు రవాణా చేస్తున్న బొలెరో వాహనాన్ని గోపవరం నుంచి వెంబడించి పట్టుకున్నట్లు తెలుస్తుంది. అవధూత పండ్ల చెట్టుగా స్థానికంగా పిలుస్తున్న కలపను జానడు ,మూరెడు, అడుగు ముక్కలుగా చేసి వాహనం లోపల వాటిని వేసి పైన అరటి గెలలు నింపి వాహనంలో తరలిస్తుండగా దాడులు నిర్వహించి వాహనాన్ని స్వాధీనం చేసుకొని గాజులపల్లి ఆర్ఎస్ లోని డిపోకు తరలించినట్లు సమాచారం. ఈ విధంగా చిన్న చిన్న ముక్కలు తాము ఎప్పుడు చూడలేదని ఇది విచిత్రంగా ఉందని ఫారెస్ట్ వర్గాల బోగట్ట. బహుశా దీనిని శాండల్ వుడ్ లో మిక్సింగ్ చేయడానికి దీని వాడవచ్చని ఫారెస్ట్ వర్గాలు అనుమానిస్తున్నట్లు తెలుస్తుంది. కేసు పూర్వపరాలు తెలియాల్సి ఉంది.

# జగన్‌కు సునీత సవాల్..

(మొదటి పేజీ తరువాయి)

షర్మిల పోటీ చేయడం ఆనందంగా ఉందన్నారు. అందుకే అవినాష్ ను ఓడించి.. షర్మిలను గెలిపించాలని అన్నారు.ప్రజలంతా గమనిస్తున్నారని.. వాస్తవాలేంటో వారికి తెలుసని వెల్లడించారు.హైదరాబాద్, కడపలో తాను అడిగే ప్రశ్నలకు అన్నగా కాకపోయినా సరే.. సీఎంగానైనా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిసారి ఎమోషల్ మాటలతో ప్రజలందరినీ మోసం చేయలేరని గుర్తుచేశారు. కడపలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సునీత తన ఆవేదనను వ్యక్తం చేశారు. వివేకాను చంపిందెవరో ఆ దేవుడికి, కడప జిల్లా ప్రజలకు తెలుసన్నారు. ఆ జిల్లాలోనే మీరు ఒకరు కదా.. అలాంటప్పుడు మీకు హత్య ఎవరు చేశారో.. చేయించారో తెలిసినట్లే కదా అని ప్రశ్నించారు. అది సీఎంగా బయటపెట్టాల్సిన బాధ్యత జగన్ పై ఉందన్నారు. వివేకాను హత్య చేసిన అవినాష్ రెడ్డిని ఎందుకు కాపాడు తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఇడుపులపా యలో ప్రకటించనున్న షర్మిల ఈ కేసులో అవినాష్ రెడ్డి ప్రమేయం బయటపడితే.. ఇంకేమైనా బయటకి వస్తాయని బయటపడు తున్నారా అని ప్రశ్నించారు. 'అంతభయం దేనికి? నేరుగా మాట్లాడాలంటే చెప్పండి. నాకు అభ్యంతరం లేదు. మీ సాక్షి ఛానల్‌కి వస్తా.. డెబిట్ చేద్దాం. నిజానిజాలు బయటకు వస్తాయి. ఎవరేం చెప్తున్నారో ప్రజలే అర్థం చేసుకుంటారు' అని సునీత అన్నారు.

# కడపలో వైసీపీని అవినాష్‌ని ఓడించడమే నా మా లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షురాలు షర్మిల ఎంపీగా పోటీ చేస్తారని.. తన తండ్రి కూడా అదే కోరుకున్నారన్నారు. షర్మిల పోటీ చేయడం అభినందించదగ్గ విషయమని, వైసీపీ కోసం షర్మిల ఎంతో కష్టపడిందని, జగన్ జైలు నుంచి బయటకు వచ్చాక షర్మిలకు భయపడి ఆమెను దూరం పెట్టారన్నారన్నారు. షర్మిలకు రాజకీయ సపోర్ట్ లేకుండా ఉండేందుకే వివేకాను హత్య చేశారా? లేక ఇంకేమైనా కారణాలున్నాయా? .. వాస్తవాలన్నీ బయటకు రావాలని సునీత అన్నారు. జగనన్న జైలుకు వెళ్లిన సమయంలో షర్మిల పాదయాత్ర చేశారని.. ఆ తర్వాత ఎన్నికల ప్రచారం కూడా నిర్వహించిన విషయాన్ని సునీత గుర్తు చేశారు. కష్టపడి పనిచేసి గెలిపించిన షర్మిలను చూసి జగన్ భయపడ్డారన్నారు. తనకంటే షర్మిలకు మంచి పేరు వస్తుందని జగన్ భయపడ్డారన్నారు.'వివేకం' సినిమా ఎవరు తీశారో తనకు తెలియదని, చాలా ధైర్యంగా తీశారని వైఎస్ సునీత అన్నారు. సినిమాలో చూపించిన దానికంటే ఇంకా ఘోరంగా తన తండ్రిని హత్య చేశారన్నారు. హత్యా రాజకీయాలకు చోటు ఉండకూడదని, ఈ ప్రభుత్వం మళ్లీ వస్తే రాష్ట్రానికి మంచిది కాదన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే తాను ముందుకు వచ్చానని సునీత స్పష్టం చేశారు.



# సత్వరమే పింఛన్లు పంపిణీ చేయాలి

**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 02:** రాష్ట్రవ్యాప్తంగా ఈ వైఎస్ఆర్సిపి ఖజానాను ఖాళీ చేసి పింఛన్లు ఇవ్వలేక తెలుగుదేశం పార్టీ పింఛన్లు ఆపిందని దుష్ప్రచారం చేస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మంగళవారం ఎండిఓ ని కలిసి వెంటనే పింఛన్లు ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఖజానాను ఖాళీ చేసి పింఛన్లు ఇవ్వలేక వైఎస్సార్సీపి ప్రభుత్వం దుష్ప్రచారం చేయడం పద్ధతి కాదని ఎంతోమంది ఈరోజు పింఛన్లు రాక ఇబ్బందులు పడుతున్నారని. వారందరి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆ విషయాన్ని ఈరోజు ఎండిఓ దృష్టికి తీసుకుని వచ్చి పింఛన్లు సత్వరమే పంపిణీ చేయాలని వినతి పత్రం ఇవ్వగా స్పందించిన ఎండిఓ గారు 3 తేదీ నుంచి 8వ తేదీ లోపల పింఛన్లు అందరికీ అందుతాయని తెలియజేయడం జరిగిందన్నారు . కాబట్టి ప్రజలు ఎవరు చింతించాల్సిన అవసరం లేదని ఖచ్చితంగా పింఛన్లు అందరికీ అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎన్ఎండి ఫిరోజ్





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 02:** నంద్యాల టౌన్ చాంద్ బడా లో ఉన్న మసీద్ ఏ బదర్ , పాన్ పట్టి లో ఉన్న మసీద్ ఏ ఆర్ఫాత్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. చాంద్ బడా లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సోదరీమణులు అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆ అల్లా దీవెనలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని దువా నిర్వహించారు అనంతరం మసీద్ కమిటీ సభ్యులు ఫిరోజ్ ని శాలువాలతో సత్కరించుకోవడం జరిగింది.

## ఏపీలో పింఛన్‌దారులకు గుడ్‌న్యూస్.. రేపటి నుంచి పింఛన్ల పంపిణీ

**ఆంధ్ర ప్రగతి/అమరావతి,ఏప్రిల్ 02:** ఎన్నికల కారణంగా ఏపీలో నిలిచిపోయిన పింఛన్ల పంపిణీ తిరిగి రేపటి నుంచి మూడురోజుల పాటు పంపిణీ చేయడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. పింఛన్ల పంపిణీపై సెర్ప్ సీఈవో ఆదేశాలను ప్రభుత్వం పక్కనపెట్టింది. కేటగిరీల వారీగా పింఛన్లు గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దివ్యాంగులు, తీవ్ర అస్వస్థతకు గురైన వారికి ఇంటి వద్దే పింఛన్లు అందజేయాలని, గిరిజన ప్రాంతాల వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించింది.ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు వాలంటీర్లు ఎలాంటి పథకాలు పంపిణీ చేయరాదని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఇటీవల జారీ చేసింది. దీంతో పింఛన్ వస్తుందో, రావని అధికార, ప్రతిపక్ష నాయకులు తలో మాట మాట్లాడుతుండడం ఆందోళనకు గురిచేసింది.



# 17వ వార్డు ప్రజలు, మహిళలు ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 02:** నంద్యాల పట్టణంలోని 17వ వార్డులో వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి వార్డు ఇంచార్జ్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నంద్యాల అభ్యర్థి ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమము లో విశ్వనగర్ వార్డు ప్రజలు ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి కి గజమాలతో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో నంద్యాలకు ఎలాంటి మేలు చేయని తెలుగుదేశం నాయకులపై విరుచుకుపడ్డారు తన తండ్రి శిల్పా మోహన్ రెడ్డి పై విశ్వ నగర్ ప్రజలు ఎలాంటి ప్రేమ చూపించారో నామీద కూడా అలాంటి ప్రేమ చూపించిన వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వాలంటీర్లపై కక్ష గట్టి అవ్వ తాతలకు వికలాంగులకు ఈ నెల నుంచి పెన్షన్లు ఇళ్ల వద్దకు రాకుండా చేశారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు అభివృద్ధి సంక్షేమాన్ని



ఎల్లప్పుడూ అడ్డు గోడలు కడుతూనే ఉంటారని ఆయన విమర్శించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు మేలు చేసే విషయంలో ముందు ఉంటుందని ఆయన తెలిపారు. పేదలకు ఇల్లు ఇచ్చే విషయంలో కూడా తెలుగుదేశం పార్టీ కోర్టుల లో వేసి అడ్డుపడిందని అలాగే పేద ప్రజలు ఇంగ్లీష్ చదువు కోవడం కూడా తెలుగుదేశం పార్టీ వారికి ఇష్టం లేదని అన్నారు మన నంద్యాల అభివృద్ధి చెందాలంటే మరోసారి ఎమ్మెల్యే, ఎంపి



అభ్యర్థులకు వైయస్సార్ గుర్తు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబునిస రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృత రాజ్ మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్ ఫామ్ షావలి కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలు వార్డు వైసిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి ,లోకేష్, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఎన్నికల ప్రచారంలో ఆశీర్వదించమని అడుగుతున్నామన్న ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

**- 40 ఏళ్లు అనుభవం ఎన్నో మంత్రి పదవులు అనుభవించిన మీరు నంద్యాలకు ఏం చేశారో చెప్పగలరా అని ఎన్ ఎండి ఫారూఖ్‌ను ప్రశ్నించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 02:** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు నూనెపల్లిలో వార్డు కౌన్సిలర్ రాజ్యలక్ష్మి వార్డు ఇంచార్జ్ వార్డు ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రచార నిర్వహించారు. టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ నంద్యాలకు ఏం చేశారు చెప్పాలని వైఎస్ఆర్ ప్రభుత్వంలో నంద్యాల చిరకాల కోరిక అయిన నంద్యాల జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకువచ్చుమ్ , నంద్యాల నీటి కష్టాలను అమృత్ పథకం ద్వార పూర్తిచేసి చూపించాం , నంద్యాలకు మోడల్ స్కూల్ హాస్పిటల్ లనూ అర్బన్ హెల్త్ సెంటర్లను , నియోజకవర్గంలోని ప్రతి వార్డులో రోడ్లు డ్రైన్లు అభివృద్ధి పనులు చేసి చూపించాం , మీరు ఒక్క రోడ్ల కు స్థలాలు



ఇచ్చి ప్రభుత్వం ద్వార రెండింతలు నష్టపరిహారం పొందారు , అంతే కాని తామే ఇన్నాళ్లు నంద్యాలను అభివృద్ధి చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని నంద్యాల పట్టణంలోని 23 వ వార్డు నూనెపల్లి లో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఘాటుగా విమర్శించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకతల డైరెక్టర్ సునీత అమృతరాజ్,



మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ పున్నా శేషయ్య, సచివాలయ కన్వీనర్ దాల్మిల్ అమీర్ మరియు వైసిపి కౌన్సిలర్స్ వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యం చేరండి

**- వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి - జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 02:** నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న వాటిలో ఎక్కువగా ద్విచక్ర వాహనాల పై ప్రయాణిస్తున్న వారే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి హైవే లలో ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లేనియెడల పోలీసులు భారీగా ఫైన్ విధించడంతోపాటు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని ఆదేశాలు జారీచేశారు.హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడుపుతూ, ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. బైక్ పై ప్రయాణిస్తున్నప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి. కేవలం మోటార్ వాహన చట్టంలోని నిబంధనల కోసమో లేక పోలీసులు వేసే జరిమానా నుంచి తప్పించుకోవటం కోసమో హెల్మెట్‌ను ధరించడం కాకుండా మన భద్రత కోసం, మనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల కోసం హెల్మెట్‌ను




తప్పనిసరిగా ధరించండి .ప్రమాదాలలో బండి నడుపుతున్న వ్యక్తితో పాటు కొన్నిసార్లు రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్లే పాదచారులు కూడా మీరు చేసే తప్పిదం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు.కావున జిల్లా ప్రజలు ద్విచక్ర వాహనాలలో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి.ఇది మీ సంక్షేమం కొరకు తీసుకునే చర్యలో భాగంగా గుర్తించాలని తెలియజేశారు. హెల్మెట్ దరించకపోవడం వలన ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు.ట్రాఫిక్ నియంత్రణకు ,రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో పోలీసు అధికారులు ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేస్తూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని దాన్ని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ కొంతమంది ట్రాఫిక్ నిభందంలు పాటించకుండా ప్రమాదాలకు గురౌతున్నరు.హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని తెలిసినా, చాలా మంది అలసత్వాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. హెల్మెట్లు లేకుండానే రోడ్లు మీద బైక్లు నడుపుతూ ఉంటారు.వారిపై పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. ద్విచక్ర వాహనంలో వెళ్లేటప్పుడు అతివేగంగా అజాగ్రత్తగా వెళ్లకుండా మీరు వెళ్లవలసిన సమయం కంటే 30 నిమిషాలు ముందుగానే బయలుదేరి అతివేగంగా వెళ్లకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని తెలియజేశారు. మీరు చేసే ఒక చిన్న తప్పిదం వల్ల ప్రమాదం సంభవించి మీరు మాత్రమే కాకుండా అవతలి వ్యక్తి కూడా తీవ్రంగా గాయపడడం లేదా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

# సాంబవరంలో ఖాళీ అయిన వైసీపీ

**- చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోకు ఆకర్షితులై టిడిపిలో చేరిన వైసిపి నాయకులు**

**ఆంధ్ర ప్రగతి/గోస్పాడు, ఏప్రిల్ 02:** రాష్ట్రవ్యాప్తంగా వైసిపి రోజు రోజుకు ఖాళీ అవుతుందని చంద్రబాబునాయుడు గారు వదల చేసిన మేనిఫెస్టోకు ఆకర్షితులే నంద్యాల మండలం సాంబవరం గ్రామానికి చెందిన రాంగోపాల్ రెడ్డి , రాంభూపాల్ రెడ్డి , శ్రీనివాసులు , మాబు సుభాన్ తో పాటు , బీసీ సంఘాలు , నూర్ భాషా దూదేకుల సంఘం , ఎస్సీ సంఘాలు తోపాటు 80 కుటుంబాలు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో టిడిపిలో చేరారు వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. సాంబవరంలో బలమైన పట్టున జూపల్లి కుటుంబ సభ్యులు ఈరోజు వైఎస్ఆర్సీపీని వీడి తెలుగుదేశం పార్టీ



లో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక సాంబవరంలో వారు వన్ సైడ్ అవుతుందన్నారు.ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పై విసుగు చెంది ప్రజలకు ఈ ప్రభుత్వం ఏమి చేయడం లేదని అసహనంతో పార్టీ వీడడం అనేది చాలా శుభ సూచికమని అన్నారు. ఈ సందర్భంగా సాంబవరంలో తెలుగుదేశం పార్టీకి



మెజారిటీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, తులసి రెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వైసీపీని నమ్మే పరిస్థితి లేరు

**- 2024 ఎలక్షన్ లో వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయం - పసులపాడు గ్రామస్తులు టిడిపిలో చేరిక**





**ఆంధ్ర ప్రగతి/గోస్పాడు, ఏప్రిల్:** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి కి ఎదురుగాలులు విస్తున్నాయని వైసీపీని నమ్మే పరిస్థితిలో ఇప్పుడు ప్రజలు లేరని దానికి నిదర్శనం పసులపాడుకు చెందిన గ్రామస్తులు మహేశ్వర్ రెడ్డి , బాలయోగి తోపాటు 50 మంది టిడిపిలో చేరారని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. అనంతరం పసులపాడు గ్రామస్తులకు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. రోజురోజుకు వైఎస్ఆర్సిపి చేరిష్మా పడిపోతుందని గతంలో ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి రాక ముందుకు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చినటువంటి ఈ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నిటిని మరిచిపోయి ప్రజలపై భారాలు వేసి వారిని ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని రైతులు , శ్రామికులు పూర్తిగా నష్టపోయారన్నారు. ఈ రాష్ట్ర పరిస్థితులు చక్కబడాలంటే టిడిపి అధికారంలోకి రావాలని 2024 మే 13వ తేదీ జరిగే ఎలక్షన్లలో తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి సీఎంగా చంద్రబాబు నాయుడు ని నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి పెన్షన్ ఇవ్వకుండా టీడీపీపై నిందలు వేయడం సిగ్గు చేటు

**- తక్షణమే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగ తదితరులు పెన్షన్‌లు ఇంటి వద్దకు వెళ్లి పంపిణి చేయాలి**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 02:** ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను ఖాళీచేసి వృద్దులు, దివ్యాంగులు, వితంతు తదితరుల పెన్షన్ ఇవ్వకుండా టీడీపీ పై అవాస్థవ ప్రచారం చేయడం ఛిగ్గుచేటని నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి, బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డికి తక్షణమే పెన్షన్ పంపిణికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజే శారు. కలెక్టరేట్ ఆవరణలో డా".బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వాలంటర్లు పెన్షన్ పంపిణి చేయరాదని ఆదేసించిందన్నారు. వాలంటీర్లు కాకుండా సచివాలయ, ఎంపిడిఓ కార్యాల య ప్రభుత్వ అధికారులచే పెన్షన్ పంపిణి చేయకుండా ప్రతిపక్షం టీడీపీ పై నిందలు వేసి చేతులు దులుపుకోవడం అన్యాయం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీ అని ప్రజలకు తెలుసని, మళ్ళీ జగన్ ప్రభుత్వం రాదని గ్రహించి వైసిపి కాంట్రాక్టులకు మాత్రమే బిల్లులు చెల్లించి పెన్షన్ పంపినికి నిధులు లేకుండా చేసారని ఆమె ఆరోపించారు.జిల్లా కలెక్టర్, ప్రభుత్వ యంత్రాంగం వెం టనే స్వంధించి అర్హుల పెన్షన్ తక్షణమే ఇంటివద్ద అందిం చే లా చర్యలు తీసుకోవాలని బైరెడ్డి శబరి వినతి పత్రం ధ్వారా కోరారు.

# పోస్టల్ బ్యాలెట్ జారీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**- హెూం ఓటింగ్ కు సంబంధించి సమాచారం సేకరించండి - జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రియల్ 02:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజు అత్యవసర సేవలందించే 33 విభాగాలకు చెందిన వ్యక్తుల ఓటింగ్ కోసం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ అంశాల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పద్మజ,అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లాధికారులు, నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ అత్యవసర సేవలందించే వ్యక్తుల పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన ప్రక్రియను బుధవారం సాయంత్రంలోగా పూర్తిచేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం సుమారు 36 వేల పోస్టల్ బ్యాలెట్ల అవసరం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ కు సంబంధించిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదివి ఎలా అప్లై చేసుకోవాలి, ఎవరికి సమర్పించాలి సంబంధిత ఫార్మేట్ లపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు సంబంధించి నియోజకవర్గాల వారీగా నివేదికలను సిద్ధం చేసి ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సుమారు 12 వేల సిబ్బంది, అత్యవసర సేవలకు సంబంధించి 2,806, విభిన్న ప్రతిభావంతులు 15,432, ఎనభై ఐదు సంవత్సరాల వయస్సు దాటిన ఓటర్లు 5,769 మంది ఉన్నారని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల వద్దనుండి హెూం ఓటింగు కు అభ్యర్ధన పత్రాలు తీసుకొని ఎంతమంది హెూం ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకోవాలను కుంటున్నారో వారి జాబితాను రూపొందించాలన్నారు. హెూం ఓటింగ్ వినియోగించుకోవల్సిన వారు ఫారం-12 డి ని అందజేయాలన్నారు. దీనికి సంబంధించి బిఎల్ఓలు ఆయా సెక్టార్ అధికారులు ఈ విషయంపై పర్యవేక్షించాలన్నారు.

# వడదెబ్బకు గురి కాకుండ జాగ్రత్త చర్యలు చేపట్టండి

**- మధ్యాహ్నం 11 గంటల నుంచి 4 గంటల వరకు బయట తిరగరాదు - జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 02:** దేశంలో ఎక్కడా లేనివిధంగా నంద్యాల జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు 43.7 డిగ్రీలు నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాల్ లో వడగాలులు (హీట్ వేవ్)పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఏ పద్మజ, ఆర్డీవోలు జిల్లా అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని... ఈ నేపథ్యంలో వడగాలులపై ప్రజలు ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించడంతోపాటు, అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సంబంధించి అధికారులు ధ్రువీకరిస్తూ బుధవారం సాయంత్రంలోగా సర్టిఫికెట్ లు సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు బయట ఎవరు తిరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదన్నారు. వైద్య ఆరోగ్య, డీఈఓ, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ ఆర్డి, లేబర్, డీఆర్డీఏ, డ్వామా, మెప్మా, పశుసంవర్ధక శాఖ, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. అన్ని పీహెచ్సిలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. యూపీహెచ్సిలు, సిహెచ్సిలలో ప్రత్యేకంగా చికిత్సల కోసం రూములను ఏర్పాటు చేయాలని, అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని, ఐఈసి మెటీరియల్ ఏర్పాటు చేయాలన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పనులను ఉదయం 10:30 గంటల లోపు ముగించాలన్నారు. విద్యుత్ కోత లేకుండా నిరంతర విద్యుత్తును సరఫరా చేయడంతో పాటు వ్యవసాయ భూములకు 9 గంటల పాటు విద్యుత్తు అందించాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులని ఆదేశించారు. తాగునీటికి సంబంధించి జిల్లాలో ఎక్కడా సమస్యలు రాకూడదన్నారు.

## 3వ తేదీ మధ్యాహ్నం నుండి 6వ తేదీ వరకు సచివాలయాల్లో పెన్షన్ల పంపిణీ



**ఆంధ్రప్రగతి/నంద్యాల, మార్చి 02:** ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వున్న నేపథ్యంలో 3 వతేదీ మధ్యాహ్నం నుండి 6వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, దీర్ఘకాలిక వ్యాధితో మంచానికే పరిమితమైన వారు, అస్వస్థతతో ఉన్నవారు, నడవలేక వీల్ చైర్స్ లో ఉన్నవారు, సైనిక సంక్షేమ పెన్షన్ పొందుతున్న వృద్ధ మహిళలకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. అలాగే ఇతర పెన్షన్ దారులు సమీప సచివాలయాల్లో ఆధార్ కార్డు లేదా గుర్తింపు కార్డు తీసుకెళ్లి పెన్షన్ పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. అన్ని సచివాలయాల వద్ద షామియానా, తాగునీటి సౌకర్యం తదితర వసతులు కల్పించామని పెన్షన్ దారులు ఆతృత పడకుండా పెన్షన్లు తీసుకొని వెళ్లాలన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పెన్షన్ పంపిణీ ఉంటుందన్నారు. జిల్లాలో 2,22,935 పెన్షన్ దారులకు 66.24 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఏపీలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీ..

**- ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఈసీ ఆదేశాలు**




**ఆంధ్ర ప్రగతి/అమరావతి,ఏప్రిల్ 02:** రాష్ట్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. ఏపీలో ఆరుగురు ఐపీఎస్, ముగ్గురు ఐఏఎస్ అధికారులను ముకుమ్మడిగా బదిలీ చేసింది. వీరిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అనంతపురం ఎస్పీ అన్బురాజన్, నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర్, పల్నాడు జిల్లాఎస్పీ రవిశంకర్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డిని, చిత్తూరు ఎస్పీ జాషువా , గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజును బదిలీ చేసింది. కృష్ణా జిల్లా ఎన్నికల అధికారి రాజబాబు, అనంతపురం జిల్లా ఎన్నికల అధికారి గౌతమి, తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీషాను బదిలీ చేసింది.

## జనసేనకు ఎన్నికల కమిషన్ షాక్..

**- పవన్ కళ్యాణ్‌కు గాజు గ్లాస్ గుర్తు లేనట్టేనా!**

**ఆంధ్ర ప్రగతి/అమరావతి,ఏప్రిల్ 02:**సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఏపీలో జనసేన పార్టీకి కొత్త తలనొప్పి మొదలయ్యింది. ఇప్పటివరకు గాజు గ్లాసును తమ పార్టీ సింబల్‌గా జనసేన ప్రకటించుకుంది. దానిపైనే పార్టీ ప్రచారం చేసుకుంది. కానీ ఇప్పుడు ఎన్నికల కమిషన్ ఊహించని షాక్ ఇచ్చింది. గాజు గ్లాస్‌ను ఫ్రీ సింబల్స్ జాబితాలో చేర్చింది. అంటే రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో ఎక్కడి నుంచైనా.. ఎవరైనా సరే ఈ గుర్తుపై పోటీ చేసేందుకు వీలు ఉంటుంది. దీంతో జనసేనలో కొత్త టెన్షన్ మొదలయ్యింది.సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల్లో ఉన్న గుర్తింపు పొందిన పార్టీల వివరాలను ఇటీవల ఈసీ ప్రకటించింది. ఇందులో ఏపీ నుంచి టీడీపీ, వైఎస్సార్‌సీపీ పార్టీలను గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చింది. జనసేనను రిజిస్టర్డ్ పార్టీగా మాత్రమే ఈసీ ప్రకటించింది. జనసేన గుర్తుగా ప్రచారం చేసుకున్న గాజు గ్లాస్‌ను ఫ్రీ సింబల్ జాబితాలో ఉంచింది. దీంతో జనసేన గతంలో ఈసీ కేటాయించిన గాజు గ్లాస్ గుర్తు పోయినట్టయ్యింది. దీంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తర్జనభర్జన పడుతున్నారు. దీనిపై న్యాయ నిపుణులతో చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నారు.

